# మీరైనా చెప్పండి? +

రచన :-
"డి. జి. కె."

'హలో! మిష్టర్ రాజా!' అంటూ వెనుకనుంచి ఎవరో బుజంమీద చేయి వేశారు.

వెనక్కి తిరిగి చూశాను. ఎవడో బికారి. చిరిగిన గుడ్డలతో, పెరిగిన గడ్డంతో, లోతుకుపోయిన కళ్ళతో చాలా దీనస్థితిలోఉన్న దరిద్రదేవత ముద్దుబిడ్డ.

ఎవడితడు? ఏమిటి నాతో అతనికి సంబంధం? నా పేరెలా తెలుసు అతనికి? ఈ సందేహాలతో ఉక్కిరి బిక్కిరయ్యాను.

'నన్ను పోల్చుకోలేదా రాజా?' దీనంగా అన్నాడు అతను మళ్ళీ.

ఈసారి చటుక్కున స్ఫురించింది అతనెవరో. సందేహ నివృత్తికోసం తేరపారి చూశాను.

అవును అతనే. సందేహంలేదు. ఎవరికోసమైతే ఆరు సంవత్సరాలనుంచీ, అహోరాత్రాలు తపిస్తున్నానో ఆ రాముమే ఇతను.

అయితే అతన్ని నేను ఈస్థితిలో ఇలా కలుసుకొంటానని కలలోకూడా ఊహించలేదు.

ఆగర్భశ్రీమంతుల అల్లారుబిడ్డ, సరస్వతిని మెప్పించి లక్ష్మితోసాటుగా తన ఇంట్లో నివసించేటట్టు చేసుకున్న మేధావి, ఆ రామానికేనా ఈగతి?

కౌగలించుకుందామని చాపినచేతులు అప్రయత్నంగా దిగిపోయాయి.

నేనేమి చేయాలో నాకే అర్థం కావడంలేదు. ఎదురుగుండా గవర్నరూ, మంత్రులునూ, వారిని ఆహ్వానించడానికి జిల్లా అధికారిగా, కలక్టరుగా వచ్చిన నేను, ఒక బికారితో సల్లాపలాడుకుంటూ కూర్చోవడమా? ఛా! ఛా! ఎంత అవమానం అలా జరగడానికి వీల్లేదు.

రామం ముఖంలోనికి చూశాను. దీనంగా, ఆశగా చూస్తున్నాడు నావైపు. ఎదురుగా చూశాను. గవర్నరూ, మంత్రులూ వింతగా చూస్తున్నారు మావైపు.

అప్రయత్నంగా పిలిచాను, ప్రక్కనే నిశ్చేష్టుడయి నిల్చున్న పోలీసు ఆఫీసరుని-

'వాటీస్ దిస్ నాన్సెన్స్? ఈ పిచ్చివాడ్ని ఇక్కడికెలారానిచ్చారు? వాడ్ని వెంటనే బయటకు గెంటండి. ఈ సంఘటనకు బాధ్యులైన వారందరి దగ్గరా సంజాయిషీలు తీసుకొని రేపే నాకు పంపండి' అప్రయత్నంగా అరచాను.

గజగజలాడేరు పోలీసులూ, పోలీసు ఆఫీసర్లూను. 'ఫట్—ఫట్—ఫట్' లాటీలు నాట్యం చేశాయి అతని శరీరంపై. బాధగా నావైపు చూస్తూ ఆతను కార్చిన కన్నీటి బిందువులు నా గుండెలపై సమ్మెట దెబ్బలు.

గవర్నరూ, మంత్రుల మొఖాల్లో సంతృప్తి లాస్యం చేసింది. 'పరవాలేదు. ఈ కలెక్టరు గట్టివాడే' అన్న అభిప్రాయం వాళ్ళ ముఖాల్లో స్పష్టంగా కన్పిస్తుంది. పొంగిపోయాను నేను.

రామాన్ని తీసుకొని వెళ్ళిపోయారు పోలీసులు. మా కార్యక్రమం సవ్యంగా జరిగిపోయింది. స్వాగతాలూ, మీటింగులూ, ప్రసంగాలూ, రోజంతా ఊపిరి సలుపని కార్యక్రమం.

వాళ్లందరిని సాగనంపి అర్ధ రాత్రి ఒంటి గంటకు ఇంటికి చేరిన నా మదిలో అకస్మాత్తుగా మెదలాడు రామం.

ఎంత అన్యాయిం చేశాను రామానికి. పాపం! ఎంత ఆశ పెట్టుకొచ్చారో నామీద. ఆనాడు అతను నన్ను ఆదరించి వుండకపోతే నే నే స్థితిలో ఉండే వాడినో?

చదువూ, సంధ్యా లేని నిర్భాగ్యుణ్ణి, తల్లీ దండ్రీలేని అనాథను నన్ను చేరదీసి, చదువూ సంస్కారాలనూ, సంఘంలో ఒక హోదాను చేకూర్చిన రామానికి నేను యిచ్చిన ప్రతిఫలం లాటీ దెబ్బలు.

ఈ ఊహాలతో చిన్ననాటి విషయాలన్నీ సినీమా రీల్లా గిర్రున తిరిగాయి కళ్ళముందు.

* * *

తండ్రి ఎవరో, తల్లి ఎవరో తెలియని నన్ను ఎవరో ముసిలితాత పెంచేవాడు. నాకు బూట్ పాలిష్ చేయడం నా తాతే నేర్పించాడు. అయిదవ ఏట ఆ తాత కూడా చచ్చిపోయాడు. అప్పట్నుంచే రెక్కల ఆధారంతో నా బ్రతుకేదో నేను బ్రతికేవాడిని.

ఒక రోజు సాయంత్రం మామూలుగా బీచీలో బూట్ పాలిష్ చేసుకుంటూ తిరుగుతున్నాను. ఆ రోజు ఈ రామం తన తండ్రితోపాటు వచ్చాడు బీచికి. నా వయస్సే అతనిదికూడా. అతని తండ్రి నన్ను పిల్చి బూట్లు పాలిషు కిచ్చాడు. నేను పాలీష్ చేస్తున్నంతసేపూ నన్నే దీక్షగా చూస్తూ కూర్చున్నాడు రామం. పాలిష్ చేయడం అయి పోయాక నేను వెళ్ళిబోతుంటే పిల్చి "నాతో ఆడుకోడానికి వస్తావా?" అన్నాడు.

వయస్సులో చిన్నవాడినయినా జీవితానుభవం చాలా ఉండడంవల్ల అది అసాధ్యమని నాకు తెలుసు. ఏమీ జవాబు చెప్పకుండా బాధగా నవ్వి అక్కడినుంచి వెళ్ళి పోయాను.

మూడు రోజులు పోయాక అదేచోట్లో వాళ్ళనాన్న గారు కనిపించారు. నన్ను దగ్గరకు పిలిచారు. వెళ్ళాను.

"నీ పేరేమి టబ్బాయి?" అని అడిగారు.

"రాజు" — నా సమాధానం.

నవ్వుకున్నారు ఆయన. మళ్ళీ అడిగారు.

"అమ్మా, నాన్నా ఎక్కడ వుంటున్నారు?"

"నాకు అమ్మా నాన్నా ఎవ్వరూ లేరండి. తాత పెంచాడు. ఇప్పుడు ఆ తాతకూడా లేడు. నాకు నేనే. నాకు ఎవరూ లేదు." ఏడుపు ఆపుకోలేక పోయాను.

ఆయన ఓదార్చారు. "పరవా లేదులే. నాతో మా ఇంటికి వచ్చేసెయ్. ఆరోజు నిన్ను చూసిన దగ్గర్నుంచీ మా అబ్బాయి బెంగపెట్టుకున్నాడు. ఈ మూడు రోజుల్నుంచీ నిద్రాహారాలు లేవు తనతో ఆడుకోవడానికి నువ్వు కావాలని ఒకటే గోల. ఇప్పుడు నీకోసమే వచ్చాను.' అన్నారాయన.

నేను సంతోషంతో ఒప్పుకున్నాను. ఆ సాయంత్రమే మకాం మార్చేశాను.

రామానికి తల్లి లేదు. తనూ, ఒక చెల్లెలూ, ధనవంతుడైన తండ్రీ-ఇదే ఆ ఇంటి జనాభా. విశాలమైన ఇల్లూ, ఇంటినిండా నౌకర్లూను.

నన్ను చూడగానే రామానికి అంత జబ్బా పటాపంచలైంది. చెంగున లెగిరికూర్చొని 'రా! ఆడుకుందాం!' అన్నాడు. ఏమిటో తనంటే ఆ ఆదరణ? ఏమిటో ఆ అవినాభావసంబంధం?

మొదట్లో కాస్త హీనంగా చూసినా రానురాను నా ప్రవర్తన చూసి నౌకర్లంతా నన్ను గౌరవంగా చూడసాగారు. అచిరకాలంలోనే నేనా ఇంట్లో వాళ్ళకందరికి ప్రేమపాత్రుడ నయిపోయాను,

రామంతోపాటు నేనుకూడా చదువు ప్రారంభించాను. నేను రాత్రింబగళ్ళు కష్టపడి చదివి తెచ్చుకొనే మార్కుల్ని ఆడుతూ పాడుతూ అవలీలగా తెచ్చుకొనే వాడు రామం. అతని తెలివితేటలు అలాంటివి.

రామం చెల్లెలు రమణి చాలా అందమయినదీ తెలివయినదీను. నన్నుకూడా రామంతోపాటు అన్నయ్యా అని పిలిచేది.

ఇంటర్మీడియేట్ ఇద్దరం ఫస్టు క్లాసులో పాసయాం. సాహిత్యంపై అభిరుచి ఉన్న రామం తెలుగు ఆనర్సులో చేరడం, పెద్ద ఉద్యోగాలపై దృష్టి ఉన్న నేను మేథమెటిక్స్ ఆనర్సులో చేరడం జరిగింది:

ఇద్దరం ఆనర్సు కూడా ఫస్టు క్లాసులో పాసయ్యాం. నేను రామం నాన్నగారి సహాయంతో స్కాలర్ షిప్పు సంపాదించి విదేశాలకు వెళ్లాను. రామం అంతటితో చదువు ఆపి సాహిత్య సేవ ప్రారంభించాడు.

కొన్నాళ్ళు పోయాక ఒక ఉత్తరంలో నాన్నగారికి ఒంట్లో బాగుండడం లేదనీ, ఎన్నిమందులిప్పించినా తగ్గడంలేదనీ వ్రాశాడు రామం. చాలా బాధ పడ్డాను. వెంటనే వెళ్ళి చూద్దామనుకున్నానుగాని వీలులేక పోయింది:

ఒక సంవత్సరం గడిచింది. ఈఒక్కసంవత్సరంలోనూ చాలా మార్పులు వచ్చాయి. పాశ్చాత్య దేశాల నాగరికత ప్రభావం నాలో విపరీతమయిన మార్పు తీసుకు వచ్చింది. సుందరాంగనుల ఆలింగనాల్లో, మైమరిపించే అన్నింటినీ మరచిపోయాను. మెల్లగా ఈ సంగతులన్నీ గవర్నమెంటుకి తెలిసాయి. వెంటనే నా స్కాలర్ షిప్పు రద్దుచేసి స్వదేశానికి తిరిగి రమ్మని తాఖీదు పంపింది ప్రభుత్వం. నా కళ్ళు విడివడ్డాయి గాని ఏం లాభం? చేతులు కాలిపోయాయి అప్పటికే.

వచ్చేసేముందు ఒక ఉత్తరం వచ్చింది రామందగ్గర

(తరవాయి 24 వ పేజీలో)

Edited and Published by A, N, Raghavachar, No, 32, Krishnappa Naick TankSt., Madras-1
Printed by V, Kuppuswamy Chetty, Bharathmata Press, No, 39, Anderson St;, Madras-I

పంతొమ్మిది వందల అరవయ్యో సంవత్సరపు, అంతర్జాతీయ లెనిన్ బహుమానాన్ని పొందిన శ్రీమతి రామేశ్వరీ నెహ్రూను అభినందించటానికి, మే 4 న, న్యూఢిల్లీ కాన్‌స్టిట్యూషన్ క్లబ్బులో, ఢిల్లీ పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ శ్యామ్‌నాద్ అధ్యక్షతన ఒక సమావేశం జరుపబడ్డది. పలువురు ప్రముఖులు ఈ సభకు హాజరయినారు.

ఈ సందర్భంగా శ్రీమతి రామేశ్వరీ నెహ్రూను అభినందిస్తూ, శ్రీ శ్యామ్‌నాథ్ ఆమె ఈ మహోత్తర సత్కారానికి ఎంతో అర్హురాలని శ్లాఘించారు.

భారత దేశంలోని సోవియట్ రాయబారి ఐ. ఎ. బెనెడిక్టోవ్ యీ సందర్భంగా ఉపన్యసిస్తూ రామేశ్వరీ నెహ్రూను ప్రశంసించి, శాంతి, ప్రపంచాభ్యుదయాలకై ఆమె నిస్వార్థతతో కొనసాగిస్తున మహత్తర కృషిలో ఇంకా ఆమెకు అనేక విజయాలు సిద్ధించాలన్న ఆకాంక్షను వ్యక్తపరిచారు. ఆ తరవాత సి. హెచ్. బ్రహ్మప్రకాష్, ఢిల్లీ పురపాలకసంఘ పూర్వాధ్యక్షురాలు అరుణా అసఫాలీ మాట్లాడుతూ రామేశ్వరీ నెహ్రూను అభినందించారు.

ఈ సమావేశంలో మాట్లాడుతూ శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ, సోవియట్ ప్రభుత్వానికీ, లెనిన్ బహుమతుల అంతర్జాతీయ సంఘానికీ తమకీ మహత్తర బహుమానాన్ని యిచ్చి సత్కరించినందుకు ధన్యవాదా లర్పించారు. ముందు ముందు కూడా తాము శాంతి, అభ్యుదయాలనే బలపరచగలమని రామేశ్వరీ నెహ్రూ యీ సందర్భంగా వక్కాణించారు.

భారత శాంతి సంఘం : ఆఫ్రికా, ఆసియా ఐక్యతా సంఘ భారతీయ సమితి మొదలైన సంస్థల పక్షాన ఆమెకు పుష్పహారాలు సమర్పించబడ్డాయి.

---

(6వ పేజీ తరువాయి)

మధ్య జరిగిన సంభాషణ గూర్చి కుమార్తెకు చెప్పి "బతకడ మెలాగో తెలుసుకోడానికి మంచి పాఠం చెప్పేను' అన్నాడు.

ఆ మర్నాడు మిస్టర్ విలియమ్స్ వ్యాపారంమీద ఇరికొక ఊరు వెళ్లేడు.

వారం రోజుల తర్వాత అయన ఊరినుండి తిరిగిరాగానే టేబిలుమీద నున్న ఉత్తరం తీసి చూశాడు.

మహాశయా,

ఒక వారం రోజులక్రితం ఆర్థిక వ్యవహారాల గూర్చి మీరు నాకిచ్చిన సలహాకు చాల కృతజ్ఞుణ్ని. మీ దృష్టాంతం నాలో ఎంతో ఉత్తేజం కలిగించింది. మీరు ఊళ్లో లేనప్పుడు మీ ఇనపెట్టిలోని డబ్బూ, బాండ్‌లూ తీసుకుని మీ కుమార్తెతో సహా కెనడా వెళ్ళిపోయాను.

ఇట్లు
భవదీయుడు భవీన్,

దాని దిగువ ఇలా వ్రాసివుంది,

ప్రియమైన నాన్నకు,

మీరు మమ్మల్ని ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నాను. అన్నట్టు ఇంకోసంగతి చెప్పాలి. ఇనప్పెట్టి తాళం కనిపించలేదు. అందుకని నైట్రోగ్లిసరీన్‌తో పెట్టెతలుపు పగలకొట్టవలసి వచ్చింది.

మీ కుమార్తె లాట్టీ.

---

(26 వ పేజీ తరవాయి)

నుంచి. ఢిల్లీలో ఒక పెద్ద డాక్టరు ఉన్నారని తెలిసిందనీ, అక్కడకు తన తండ్రిని తీసుకొని మర్నాడు వెళుతున్నాననీ, యిక్కడ వున్న ఆస్తిపాస్తు నన్నింటినీ అమ్మేసి డబ్బుపట్టి కెళుతున్నాననీ, తాను అక్కడికి వెళ్ళాక ఎడ్రసు అన్నింటితో విపులంగా ఉత్తరం వ్రాస్తాననీ వ్రాశాడు. గాని ఉత్తరం వచ్చేవరకూ ఆగడానికి నాకు వీలులేక పోయింది. వచ్చేశాను స్వదేశానికి.

తిన్నగా మా ఊరికి వచ్చాను. నేను, ఢిల్లీ వెళ్దామంటే ఆ మహాపట్నంలో వాళ్లు ఎక్కడ ఉన్నట్టో? కనీసం ఆ డాక్టరుగారి పేరయినా తెలియకపోయె. తిరిగి నేను ఏకాకినైపోయాను. సలహా ఇచ్చేవారుకూడా ఎవరూ లేకపోయారు. మెల్లిగా ఎలాగో ఒక కాలేజీలో లెక్చరరు ఉద్యోగం సంపాదించుకున్నాను. కష్టపడి I. A. S. పాస్ అయి, అసిస్టెంటు కలక్టరుగా అనేకచోట్ల పనిచేసి, చివరకు కలక్టరుగా ఆ ఊరే చేరుకున్నాను. ఈలోపుగా రామం వాళ్ళ విషయం తెలుసుకోడానికి అనేక ప్రయత్నాలు చేశానుగాని ఫలించలేదు. పాపం! రామం అక్కడకు ఉత్తరం వ్రాసే ఉంటాడు. గాని ఏంలాభం?

(సశేషం)